దాని కి ఈ మధ్య కరుతున్నవాళ్ళకు ఇలాంటి అవి శాస్త్రులే వినిపిస్తాయని వెంకుబాబు అనుకుని కోపాన్ని దిగమింగుకున్నాడు.

'నీకు తెలీకపోతే ... నా డ్రైవర్ కి తెలుసు...గో విత్ ది కార్! హి విల్ టేక్యూటు నీలవేణీ! నేను రమ్మన్నానని చెప్పు... వో త్తకుండా వస్తుంది...అసలు, నాకారుని చూస్తేనే చాలు...ఎగిరి గంతేసి కూచుంటుంది ...గో దేన్! గో...' కృష్ణమూర్తి మధ్య మధ్య మధ్య కళ్ళు మూసుకుంటూ తాను చెప్పదలుచుకున్నదంతా చెప్పేసేడు.

పుట్టెడు దిగులుతో వెంకుబాబు రఘా రావు బంగళాను వదిలేసు. రేపు ఉద్యోగమే వదిలేసేయాలని నిర్ణయించుకున్నాడు.

* * *

నీలవేణి ముగ్గురు మిత్రుల మధ్య చాలా విలాసంగా కూచుని వుంది. ఆమె ముందు ఒక గ్లాసు నుంచేను కృష్ణమూర్తి. వెంకుబాబువేపు చూసేడు.

వణుకుతున్న చేతులతో ఆ గ్లాసులో కూడా విస్కీని పోసేసు వెంకుబాబు నీలవేణి వెకిలిగా నవ్వింది. నవ్వి ఆగ్లాసునెత్తి ముగ్గురి మిత్రులకీ చెక్కొట్టింది. ఒకే ఒక్క గుటకలో సగం గ్లాసుని పూర్తి చేసి గొంతు తడుపుకుంది.

వెంకుబాబు నిశ్చేష్టపోయేడు. దేవుడు ఈ స్త్రీకి ఇంత అందాన్ని, సొగసుని ప్రసాదించి — దురలవాట్లని కూడా ఎందుకు జతచేసేడని వాపోయేడు.

మిత్రులు ముగ్గురూ నీలవేణి చొరవకి హర్షం వెలిబుచ్చేరు ఆడదంటె అంత దమ్ములో వుండాలన్నారు. స్వచ్ఛమైన ఆడది నీలవేణి ఒకర్తేనని అన్నారు. ఆడది నీలవేణిలాగా వుండకపోతే మగాడనేకమైన ఇంటిబాధల్లో కూరుకుపోతాడని అన్నారు. ఇంకా ఆ బావకు పలుకులే చాలా చాలా అన్నారు.

వెంకుబాబుకి అప్పుడు అన్నపూర్ణమ్మ గుర్తుకు వచ్చింది. అందువల్ల, ఇక్కడి గుంపుమీద రోత కలిగింది.

'నాకు నాంచకర్లేదు ఫ్రెండ్! నీలు కావాలి ... నా పిచ్చమైన నీలూ కావాలి నా నీలుని నాకిచ్చేయండి' మత్తుగా అంటున్నాడు రాఘవ.

'అగ్రీ' అన్నాడు శేషు.

'నో!...ముందు నాకు కావాలి ..అతర్వాతనే మీకు...ఏది రైటో కావలిస్తే నా నీలునే అడగండి' అంటున్నాడు కృష్ణమూర్తి.

రాఘవ నీలని అడగేందుకు సిద్ధమయ్యేడు

అంతలో..

ఎక్కడ్నుంచో ఏడుపు వినిపించింది. పసిపిల్ల ఏడుస్తోంది. డ్రైవరు పెద్ద గొంతుతో సముదాయిస్తున్నాడు. అయినా, ఏడుపు ఆగడం లేదు. గుక్క తిప్పుకోకుండా ఏడుస్తోంది. కృష్ణమూర్తికి చిరాకనిపించింది. నీలవేణివేపు కోపంగా చూసి అడిగేడు —

'ఎవరది ఏడ్చేది ?'

నీలవేణి ఖంగారుగా లేచి నించుంది. రాఘవ ఆమె చేతిని గుంజి కూచోపెట్టేడు. నీలవేణి అన్నది...

'నా పిల్ల!'

'నీ పిల్ల? ఎందుకు తెచ్చేవ్ ?...నిన్ను రమ్మని ఖబురంపేనే గానీ...నీ పిల్లా జెల్లాని తీసుకు రమ్మనలేదే ?' అన్నాడు కృష్ణమూర్తి.

నీలవేణి బిక్కు బిక్కుగా సమాధానమిచ్చింది—

'మీకు చూపిద్దామని తీసుకొచ్చేను.

'ఇప్పుడెందుకా ముచ్చట ?' కోపంగా అరిచేడు కృష్ణమూర్తి.

'అది మన పిల్లండీ!' అన్నదామె.

ఆ మాటకి మిత్రులిద్దరూ పకపకా నవ్వేసేరు.

'సాపిట్! స్టాప్ ది నాన్ సెన్స్!' కృష్ణమూర్తి గట్టిగా అరిచేసు.

నవ్వు ఆగిపోయేరు.

'ఎవరైనా సరేరా నీ ప్రాణాలు తీస్తాను. నీలూ! మన్నేం మాట్లాడుతున్నావో



